జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

సోమవారం 20 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# శేరిగూడలోని శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో దారుణం

-హాల్ టికెట్ ఇవ్వకపోవడంతో విద్యార్థి ఆత్మహత్య....

శ్రీ ఇందు కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆందోళనలు.....

విద్యార్థి మృతదేహంతో శ్రీ ఇందు కళాశాలలో ధర్నా






# పంటలు వేయొద్దనడం
# కోర్టు దిక్కరణే

- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు
- అధికారులే చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారు
- రైతులెవ్వరు అధికారుల ఆదేశాలు పాటించవద్దు

యాచారం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): ఫార్మాసిటీ భూముల్లో పంటలు వేయొద్దనడం కోర్టు దిక్కరనే అవుతుందని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు కానమోని గణేష్, ఫార్మాసిటీ వ్యతిరేక సమన్వయకర్త కవుల సరస్వతి చెప్పారు. ఫార్మా భూముల్లో వర్షాకాలం పంటలు వేయొద్దని కలెక్టర్ ఆదేశాలను ఆర్డిఓ ప్రకటించడంతో ఆదివారం ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు స్పందించారు. ఫార్మా భూ భాదిత నాలుగు గ్రామాల్లో రైతులకు పూర్తి పరిహారం, పునరావాసం, ఇతర ప్రయోజనాలు కల్పించే వరకు పట్టా, అస్సైన్డ్ భూములు స్వాధీన పరచుకోవద్దని చెప్పారు. భూములపై కోర్టులో స్టే ఉండగా ఆర్డిఓ అనంతరెడ్డి భూములకు ఫెన్సింగ్ వేయించారని చెప్పారు. ఇప్పటికే అధికారులపై కోరు

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

- ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్ ) డైరీ ఆవిష్కరణ

ఉప్పల్, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.



# పెరిక బాలికల వసతి గృహం శంకుస్థాపన

### మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్



ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలో నీ సాయి కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర పెరిక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్య ంలో బాలికల వసతి గృహ శంకుస్థాపన మహోత్సవం ఘనంగా నిర్వహించి నారు ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ నేను చదువుకునే సమయ ంలో నాకు అన్నం పెట్టి కడుపు నింపిన హాస్టల్ పెరిక హాస్టల్. సాహసం ఐక్యత మేధావులకు పెరిక కులం పెట్టింది పేరు. చిన్న కులమే అయినా సాహసానికి మారు పేరు. ఆడ పిల్లల హాస్టల్ మంచి ప్లేస్ లో కడుతున్నారు. ఇప్పుడు ఇలాంటివి చాలా అవసరం. చోదక శక్తిగా ఉండే కులం పెరిక కులం. హమ్ కిసీసే కమ్ నహీ అనేలా ఉండాలి. సాహసానికి త్యాగానికి ఐఖ్యతకు మారుపేరు పెరిక కులం. కానీ 2.3 లక్షల మంది పెరిక కులంలో ఉన్నారు అని కులగణనలో ప్రకటించారు. నా మొదటి బడ్జెట్ ను కూర్పు చేసింది అల్లం నారాయణ, గటిక విజయ్ కుమార్. మం చి ప్లేస్ లో హాస్టల్ కడుతున్నారు. ఇప్పుడు మగ పిల్లల కంటే ఎక్కువ ఆడపిల్లలు చదువుతున్నారు.

# వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ పుట్ట రాజ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):బిహెచ్ఈఎల్ జనరల్ ఆసుపత్రిలో రెండు దశాబ్దాలుగా ఆర్థోపెడిక్ వైద్యుడిగా విధులను నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ పుట్ట రాజ్ కు ఉత్తమ ఆర్తో వైద్యుడిగా ఎంపికై అవార్డును అందుకు న్నారు.నిత్యం అందిస్తు న్న వైద్య సేవలకు గుర్తింపుగా గతంలో పలు స్వచ్ఛంద సంస్థలతో పాటు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చే ఉత్తమ వైద్యుడిగా అవార్డులను అందు కున్నారు. ఆరోగ్య రక్షణ పై రాసిన పుస్తకాలు యువత విశ్వనాలకు బానిసలు కాకుండా తీసుకోవాల్సిన చర్యలు గ్రామా ల్లో చేపట్టిన ఉచిత వైద్య సేవలకు గుర్తిం పుగా కర్ణాటక మీడియా క్లబ్ అసోసి యేషన్ కర్ణాటక రాష్ట్ర సోషల్ కల్చ రల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యుల జాతీయ సదస్సులో పుట్టరాజు కు

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**- ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్ ) డైరీ ఆవిష్కరణ**





**ఉప్పల్, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చునని సూచించారు ఆదివారం ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా) నూతన సంవత్సర -2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం భగాయత్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్‌లో జరిగింది. ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి,ఈ) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ క్లబ్ ప్రధాన సలహాదారులు కంచుకట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల ను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని అన్నారు ఉప్పల్ ప్రాంత జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన ప్లాట్ల విషయాన్ని కూడా అసెంబ్లీలో లేవనెత్తానున్నట్లు చెప్పారు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించేలా కూడా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, వివిధ పార్టీల నాయకులు తాడూరి శ్రీనివాస్, గంధం నాగేశ్వరరావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఆకారపు అరుణ్ పటేల్, నెర్ధం భాస్కర్‌గౌడ్, కోల రవికుమార్‌గౌడ్, ఎండి. రఫిక్, కంది శ్రవణ్ కుమార్ జలీల్‌పాషా, గుడి మధుసూదన్‌రెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, పిట్టల నరేష్, తెలంగాణ సంపత్, నాగరాజు, చల్ల వీరారెడ్డి, మార్నేని ఫణీంద్ర, గోనె శ్రీకాంత్ ముదిరాజ్, పూజల ప్రభాకర్, కొంపల్లి రవీందర్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు,సకినాల ప్రసాద్, మేకల దయాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, సలహాదారులు బెలిదే అశోక్ గుప్తా, సంయుక్త కార్యదర్శి వెం కట్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీర్తి శ్రీనివాస్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రధాన కార్యదర్శులు ఆనంద అనుదీప్ (నరసింహారెడ్డి) పెంబళ్ల కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఓంకార్ సంతోష్ పయ్యావుల సంతోష్, లీగల్ అడ్వైజర్ హైకోర్టు న్యాయవాది కోండ్రోన్ పల్లి గిరిబాబు క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంటలు వేయొద్దనడం కోర్టు దిక్కరణే

**- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు**

**- అధికారులే చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారు**

**- రైతులెవ్వరు అధికారుల ఆదేశాలు పాటించవద్దు**



**యాచారం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీ భూముల్లో పంటలు వేయొద్దనడం కోర్టు దిక్కరనే అవుతుందని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు కానమోని గణేష్, ఫార్మాసిటీ వ్యతిరేక సమన్వయకర్త కవుల సరస్వతి చెప్పారు. ఫార్మా భూముల్లో వర్షాకాలం పంటలు వేయొద్దని కలెక్టర్ ఆదేశాలను ఆర్డిఓ ప్రకటించడంతో ఆదివారం ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు స్పందించారు. ఫార్మా భూ భాదిత నాలుగు గ్రామాల్లో రైతులకు పూర్తి పరిహారం, పునరావాసం, ఇతర ప్రయోజనాలు కల్పించే వరకు పట్టా, అసైన్డ్ భూములు స్వాధీన పరచుకోవద్దని చెప్పారు. భూములపై కోర్టులో స్టే ఉండగా ఆర్డిఓ అనంతరెడ్డి భూములకు ఫెన్సింగ్ వేయించారని చెప్పారు. ఇప్పటికే అధికారులపై కోర్టు ధిక్కరణ కేసులు పెట్టామని, కలెక్టర్ ఆర్డిఓ, తహసిల్దార్, పోలీస్ అధికారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారని చెప్పారు. మళ్లీ కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తూ రైతులను పంటలు వేయొద్దనడం ముమ్మాటికి కోర్టు ధిక్కరినే అవుతుందని అన్నారు. చట్టాలను గౌరవించాల్సిన అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. రైతులెవ్వరు అధికారుల ఆదేశాలు పాటించాల్సిన అవసరం లేదని రైతులంతా నిరభ్యంతరంగా పంటలు సాగు చేసుకోవచ్చని చెప్పారు.

# మహనీయుల పోరాట స్ఫూర్తి భావితరాలకు చేరాలి

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ**



**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** మహనీయుల పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ నెల 30 న నిర్వహించనున్న మహనీయుల జాతర నేపథ్యంలో ఆదివారం చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సొసైటీ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... మహనీయులు చూపిన సామాజిక సమానత్వం, విద్య, న్యాయం మార్గాల్లో నడవాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. జాతరను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్ బౌద్ధ నాగ, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, వైస్ చైర్మన్ మాచన్‌పల్లి రామస్వామి, ముకరం నర్సిములు, కోశాధికారి ఏర్పుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ పుట్ట రాజ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):**బిహెచ్ఈఎల్ జనరల్ ఆసుపత్రిలో రెండు దశాబ్దాలుగా ఆర్థోపెడిక్ వైద్యుడిగా విధులను నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ పుట్ట రాజ్ కు ఉత్తమ ఆర్తో వైద్యుడిగా ఎంపికై అవార్డును అందుకు న్నారు.నిత్యం అందిస్తున్న వైద్య సేవలకు గుర్తింపుగా గతంలో పలు స్వచ్ఛంద సంస్థలతో పాటు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చే ఉత్తమ వైద్యుడిగా అవార్డులను అందుకున్నారు. ఆరోగ్య రక్షణ పై రాసిన పుస్తకాలు యువత విశ్వనాలకు బానిసలు కాకుండా తీసుకోవాల్సిన చర్యలు గ్రామాల్లో చేపట్టిన ఉచిత వైద్య సేవలకు గుర్తిం పుగా కర్ణాటక మీడియా క్లబ్ అసోసియేషన్ కర్ణాటక రాష్ట్ర సోషల్ కల్చరల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యుల జాతీయ సదస్సులో పుట్టరాజు కు వైద్యరత్న అవార్డును అందుకుగా శనివారం రాత్రి నగరంలో పార్క్ హయత్ లో జరిగిన గ్లోబల్ లీడర్షిప్ వేడుకలు ప్రఖ్యాత నటి జయప్రద చేతుల మీదుగా ఆయ ం నను ఘనంగా సన్మానించి ఉత్తమ ఆర్తో అవార్డును అందించారు.ఉత్తమ ఆర్తో వైద్యుడిగా అవార్డును అందుకోవడం పట్ల బీహెచ్ఈఎల్ యాజమాన్యం, పలువురు ఉన్న తాధికారులు కార్మికులు, వైద్యులు పుట్ట రాజ్ కు అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు.

## థియేటర్లలో అగ్ని ప్రమాదాలపై అవగాహన




**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా చేవెళ్ల అగ్నిమాపక అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ కేంద్రంలోని మణికంఠ, వెంకటేశ్వర సినిమా థియేటర్లలో సిబ్బంది, ప్రేక్షకులకు అగ్నిప్రమాదాల నివారణపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిమాపక పరికరాల వినియోగంపై వివరించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది గోపాల్, శివుడు, ప్రశాంత్, శివకుమార్ పాల్గొన్నారు.

## శిల్పారామములో సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19** మాదాపూర్ శిల్పారామం లో ఉత్తరన్ బంగియా సమాజం వారు బెంగాలీ నూతన సంవత్సరాన్ని పొయిలా బోయిశాఖ్ పండగను జరుపుకున్నారు. బెంగాలీ ఫోక్ మ్యూజిక్ తో పటు రవీంద్ర సంగీత్,రవీంద్ర నృత్య,పై సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.బెంగాల్ స్ట్రీట్ ఫుడ్, స్వీట్స్,బెంగాలీ చేనేత హస్త కళాఉత్పత్తుల స్టాల్స్ ని కూడా ఏర్పాటు చేయడం జరిగాయి.డాక్టర్ సోనిబాల దేవి ఐ ఎఫ్ ఎస్, వీసీ ఎండి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వారు ముఖ్య అతిథి గ విచ్చేసి బెంగాలీ నూతన సంవత్సర వేడుకలో పాల్గొన్నారు.

# మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి స్నేహితుల అండ

**రూ. 23,500 ఆర్థిక సహాయం అందజేత**

**స్నేహితుల ఔదార్యాన్ని అభినందించిన గ్రామస్తులు**

యాచారం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): తమ స్నేహితుడు మృతి చెందాడని మృతుని కుటుంబానికి అండగా ఉండేలా స్నేహితులంతా తమ ఆపన్న హస్తం అందజేశారు. కిడ్నీల సమస్యతో బాధపడుతూ మాల్ లో ఇటీవల మరణించిన ఎమ్మార్పీఎస్ యువ నాయకులు మంద లింగం కుటుంబానికి పూర్వ స్నేహితులంతా చేయూతనిచ్చారు. మాల్ జడ్పీ హైస్కూల్లో 2009 బ్యాచ్ పదవ తరగతి చదువుకున్న పూర్వ స్నేహితులంతా మృతి చెందిన తమ స్నేహితుని కుటుంబానికి సాయం అందించాలన్న సంకల్పంతో వారంతా ముందుకొచ్చారు. ఈ క్రమంలో మృత ం ని కుటుంబానికి ఆదరణగా ఉండేలా వారంతా కలిసి పోగుచేసిన రూ. 23,500 కుటుంబీకులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలోను అండగా నిలిచిన స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ స్నేహితులు పల్లపు విజయ్, రామలింగం రాజు శేఖర్ పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**- చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్**
**- చిట్టిగిద్దలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం**





**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ స్పష్టం చేశారు. చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండలంలోని చిట్టిగిద్ద గ్రామంలో లబ్ధిదారుడు పోతురాజు రాధాకృష్ణ నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని మెథడిస్ట్ చర్చ్, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. పేదలకు గృహ వసతి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, నవాబ్‌పేట్ సర్పంచ్ నరసింహ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గణపురం ప్రసాద్, చించల్‌పేట్ సర్పంచ్ అనంత రాములు, మాజీ ఉపసర్పంచ్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# యెన్కెపల్లి ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**రెండేళ్లకు ఒకసారి అంగరంగ వైభవంగా బోనాల పండుగ జాతర**
**ఆడపడుచుల భక్తి, సంప్రదాయాల ప్రతిబింబం**
**గ్రామ ఐక్యతకు నిదర్శనంగా పోచమ్మ బోనాల ఉత్సవం విజయవంతం**





**మొయినాబాద్ : ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ పండుగను గ్రామ స్తులు పెద్ద జాతరగా జరుపుకోవడం విశేషం. గ్రామంలోని ఆడపడ ంచులు సంప్ర దాయ దుస్తులు ధరించి, తలపై బోనాలు మోసుకుంటూ అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల హారతులు, మంత్రోచ్చారణల మధ్య అమ్మ వారి ఆలయం భక్తి పారవశ్యంతో నిండ పోం యింది.డప్పు మేళాలు, పోత రాజుల నృత్యా లు, ఊరేగింపులు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామ ప్రజలు ఉత్సవాల్లో పాల్గొని ఆనంద ంగా గడిపారు. యెన్కెపల్లి 9వ వార్డ్ కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్, 11వ వార్డ్ కౌన్సిలర్ మధ్యపాగు మహేష్ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కార్యక్రమాలు సజావుగా జరిగాయి.ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ ....పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామానికి ఆరోగ్యం, శాంతి, సుభిక్షం కలగాలని కోరుకున్నారు. యువత కూడా ఉత్సవాల్లో చురుకుగా పాల్గొని గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే దిశగా ముందుకు వచ్చారు. ఈ బోనాల పండుగ గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తూ, భక్తి భావాన్ని మరింత బలపరిచింది.

# మహనీయుల ఆశయాల సాధనకు కృషి చేయాలి

**- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ**



**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 30 న నిర్వహించనున్న మహనీయుల జాతర సందర్భంగా ఆదివారం చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మం డల పార్టీ అధ్యక్షులు పెద్దల ప్రభాకర్, కౌన్సిలర్ దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ... బసవేశ్వర మహారాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు సూచించిన సామాజిక న్యాయం, సమానత్వం, అంటరానితనం నిర్మూలన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమగ్ర సమాజ నిర్మాణం దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈనెల 30 న జరిగే మహనీయుల జాత రను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహ నీయుల జాతర కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, మాజీ డైరెక్టర్లు వెంకటేష్, చాకలి కృష్ణ, నత్తి కృష్ణారెడ్డి, నాయకులు డీఎం చందు, పెంజర్ల అనంత్ రెడ్డి, తలారి యాదయ్య, గుడేన్నోళ్ల మాణిక్యం, బ్యాగ రి అనిల్, రాంప్రసాద్, గోపాల్, షరీఫ్, కమిటీ వైస్ చైర్మన్ మాచన్‌పల్లి రామస్వామి, ముకరం రాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ అంటే మోసం.. మొసలి కన్నీరు

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంగోత్ వెంకటేష్**
**నారి శక్తి బిల్లుపై సర్కస్.. ఇంత మోసమా.?**



**యాచారం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** మోడీ దేశ ప్రధాని అయి ఉండి, జాతిని ఉద్దేశించి మాట్లాడే పవిత్రమైన వేదికను తన సొంత ఎన్నికల ప్రచారంలాగ వాడే సుకోవడం ఏంటని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంగోత్ వెంకటేష్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. నారీ శక్తి బిల్లుపై సర్కస్ చేస్తూ ఇంత మోసం చేస్తారా అని అన్నారు. 2023 లోనే పాసైన మహిళా బిల్లుని 2024 ఎన్నికలలో అమలు చేయకుండా జన గణన, డిలిమిటేషన్ కి లింకు పెట్టారని. ఇప్పుడు హడావుడిగా మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు అని ప్రచారం చేసి, మహిళల భుజం మీద తుపాకీ పెట్టి డీలిమిటేషన్ బిల్లుని పాస్ చేద్దామని చూశారన్నారు. అది వెనక్కి కొట్టడంతో, మహిళా బిల్లు వీగిపోయిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విగిపోయిందని గగ్గోలు పెట్టె బిజెపి సూడో దేశ భక్తులరా,మొదలు మి జాతీయ పార్టీకి మొదట ఒక మహిళా అధ్యక్షురాలుని నియమి ంచి మీ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలన్నారు. . 2023 లొ ఆమోదింప బడిన మహిళా బిల్లుని మళ్ళీ తీసుకొచ్చి, ఆమోదింపజేసుకోండి ద్రోహులెవరో తెలుస్తుందన్నారు. ఈ బిల్లు వీగిపోవడంతో మళ్లీ అధికారంలోకి రావాలన్న బిజెపి కుట్రలు బయటపడ్డాయని తెలిపారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను దసరా వారిగా పూర్తి చేయిస్తా

**-టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** నియోజకవర్గంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆదివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మోతి నగర్ పరిధిలోని అవంతి నగర్ తోట లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు బస్తీలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను రమేష్ కి విన్నవించారు. ముఖ్యంగా ఇక్కడ నాలాకు మెష్ లేకపోవడంతో చెత్తను నాలాలో వేస్తున్నారని తద్వారా నాలా పూడిపోయి మురుగునీటి ప్రవాహానికి ఇబ్బంది తలెత్తుతోందన్నారు. నాలా ఇరువైపులా మెష్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతినెల పూడిక తొలగించాలని కోరారు. కాలనీ కి పక్కనున్న రైల్వే ట్రాక్ కు మధ్యలో గతంలో సగం వరకు మాత్రమే రక్షణగోడ నిర్మించారని దాన్ని కాలనీ అంతమేరా పూర్తిగా నిర్మించాలని కోరారు. ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని రమేష్ స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోతి నగర్ మాజీ కార్పొరేటర్ సయ్యద్ బాబు, కాలనీ అధ్యక్షులు కె గోపాల్ చౌదరి, జనరల్ సెక్రెటరీ కె కృష్ణ, ట్రెజరర్ ఎం రమేష్, సత్య రెడ్డి, మురళి, సుమంత్, సంతోష్, సుధాకర్, సురేందర్ గౌడ్, ఉమేష్, రియాజ్, శ్రీహరి, మహేష్, కె శశి, అనిల్, ఇతర కాలనీ సభ్యులు అందరు కూడా పాల్గొన్నారు.

## తాగునీటి వాటర్ ప్లాంట్ కు భూమి పూజ

## వి ఆర్ వన్ పౌండేషన్ సహకారంతో వాటర్ ప్లాంట్



**యాచారం, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** వి ఆర్ వన్ పౌండేషన్ సహకారంతో మల్కి జుగూడలో తాగునీటి వాటర్ ప్లాంట్ కు సర్పంచ్ దేరంగుల శంకర్, వార్డు సభ్యులు, రెడ్డమోని వెంకటేష్ భూమి పూజ నిర్వహించి పునాదులు తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష వెంకటేష్ యాదవ్ కృషితో వి ఆర్ వన్ ఫౌండేషన్ సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతుందని చెప్పారు. వేసవికాలం దృష్ట్యా గ్రామంలో ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా, వాటర్ ప్లాంట్ తో శుద్ధమైన నీటిని అందించేం దుకు కృషి చేస్తున్నామని చెప్పారు. వాటర్ ప్లాం ట్ ఏర్పా టుకు వి ఆర్ వన్ పౌం డేషన్ ముందుకు రావడం అభిన ందనీయమన్నారు. వాటర్ ప్లా ంట్ నిర్మాణ ప్రక్రియను సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రానున్నట్లు చెప్పారు. కార్యక్ర మంలో పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి లో ఘనంగా బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన కంచి మహేందర్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, నాయకులు, కార్యకర్తల సమూహంతో ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫతేనగర్ నగర్‌కు చెందిన బీజేపీ కార్యకర్తలు, యువ మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై, వడ్డేపల్లి రాజేశ్వరరావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందించడం, శాలువాలతో సత్కరించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాజేశ్వరరావు పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడుతూ, ఆయన నాయకత్వం కూకట్‌పల్లి ప్రాంతంలో బీజేపీకి మరింత బలాన్ని తీసుకువస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకలు కేవలం జన్మదిన కార్యక్రమంగా కాకుండా, పార్టీ ఐక్యతను, కార్యకర్తల ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా విజయవంతంగా నిలిచాయి.

# బాలానగర్‌లో హిందువుల ఐక్యత మహాసభ పోస్టర్ ఆవిష్కరణ...ఐక్యతే శక్తి, ఐక్యతే భవిష్యత్తు

## -ఏప్రిల్ 27న మెజెస్టిక్ గార్డెన్‌లో హిందువుల ఐక్యతకు పిలుపు



**బాలానగర్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ ప్రాంతం మరోసారి హిందూ సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. రాబోయే "హిందువుల ఐక్యత మహాసభ" ఏప్రిల్ 27న, మెజెస్టిక్ గార్డెన్‌లో నిర్వహణకు ముందు భాగంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నా పెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతకు తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు హిందూ సమాజం అనేక సంప్రదాయాలు, భిన్న ఆచారాలతో కూడుకున్నప్పటికీ వాటన్నింటిని కలిపేది "ఐక్యత" అనే బలమైన బంధమని అన్నారు. "విభిన్నతలో ఏకత్వం" అనే సూత్రం హిందూ సంస్కృతికి మూలస్తంభమని, అదే భావనతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఐక్యత ఎందుకు అవసరం? సమాజంలో శాంతి, భద్రత, అభివృద్ధి కోసం ఐక్యత అత్యంత కీలకమని వక్తలు పేర్కొన్నారు. విభేదాలు సమాజాన్ని బలహీనపరుస్తాయని, ఐక్యత మాత్రం మనల్ని శక్తివంతులుగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. సవాళ్లను ఎదుర్కొనే శక్తి ఐక్యత ద్వారానే వస్తుందని స్పష్టం చేశారు. యువతే సమాజ భవిష్యత్తు కావడంతో వారు ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ముందుండాలని సూచించారు. ఆధునికత, సోషల్ మీడియా ప్రభావం మధ్య కూడా మూల విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబం నుంచి సమాజం వరకు ఐక్యతను బలపరచడంలో మహిళల పాత్ర కీలకమని వక్తలు అన్నారు. హిందువుల ఐక్యత మహాసభను ఏప్రిల్ 27, సోమవారం సాయంత్రం 5 గంటలకు, బాలానగర్‌లోని మెజెస్టిక్ గార్డెన్‌లో నిర్వహించనున్నారు. ఈ మహాసభ ద్వారా సమాజంలో ఐక్యతను మరింత బలపరచడం, సామాజిక సమగ్రతను పెంపొందించడం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు."ఐక్యతే శక్తి -- ఐక్యతే భవిష్యత్తు" అనే నినాదంతో భారీ స్థాయిలో మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నారశక్తి వందన్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

## - ఈ విషయంలో మొత్తం క్రెడిట్ మన ప్రధాని మోడీదేనని స్పష్టం





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 )ప్రజాజ్యోతి):** శుక్రవారం హైదరాబాద్ నాగోల్ లోని పల్లవి ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణలో తెలంగాణ మహిళ మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి ఆధ్వర్యంలో నారీశక్తి వందన్ శ్యాండ్ ఆర్ట్ ఒ అభినందన కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు, టీచర్ ఎం ఎల్ సి, పల్లవి గ్రూప్ అఫ్ ఎడ్యుకేషన్స్ చైర్మన్ మల్క కొమరయ్య.కళాశాల విద్యార్థినులు, మహిళా మోర్చా నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపిన రాంచందర్ రావు, మల్క కొమరయ్య ప్రత్యేక ఆకర్షణగా..నారీశక్తి వందన్ కార్యక్రమంలో భాగంగా పిఈసి ఆవరణలో ఏర్పాటు చేసిన శ్యాండ్ ఆర్ట్ ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది అలాగే కార్యక్రమంలో భాగంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళలు,యువతులు అంత ముక్త కంఠంతో "థాంక్యూ మోడీ జీ అంటూ నిన్నదించిన తీరు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది.కామెంట్స్..70 ఏళ్ల స్వాతంత్ర భారతవనిలో ఈ నాయకుడు మహిళా అభ్యున్నతి కోసం ఆలోచించలేదు దేశ చరిత్రలో ఇదో చారిత్రాత్మక ఘట్టం మహిళా సాధికారతసాధనలో భాగంగా మహిళలకు 33% రిజర్వేషన్లు ఒక బలమైన పునాది.దేశంలోని అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం ఉంది,కానీ రాజకీయాల్లో అనుకున్నంతా లేదు.ఈ మహిళా బిల్లు అమలులోకి వస్తే మహిళల అత్యున్నత గౌరవం ఇచ్చినట్లుఅవుతుంది.ఈ క్రమంలో 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్నవారందరికీ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఒక తీపి కబురు చెప్పిందిఈ రిజర్వేషన్లు అమలులోకి వస్తే దేశంలోని గ్రామీణ ప్రాంత మహిళలను దేశ చట్టసభల్లోకి తీసుకెళ్లిన ఘటన కేవలం ప్రధాని మోదీగారికే దక్కుతుంది.ఈ సందర్భంగా తెలంగాణ మహిళా మోర్చ తరపున ఇవాళ ప్రధాని మోదీ గారికి కృతజ్ఞతలు చెబుతూ,స్యాండ్ ఆర్ట్ నారీశక్తి వందన్ ప్రోగ్రామ్‌చేయడం ఇందులో నేను పాల్గొనడం చాలా సంతోషకరం ప్రధాని మోదీ లక్ష్యం వికసిత్ భారత్ నెరవేరినట్లే మహిళలకు ప్రాధాన్యం ఇచ్చిన మోదీ ముమ్మందు తిరుగేలేదుతెలంగాణ మహిళలందరి తరపున మరోక్కసారి ప్రధాని మోదీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కుల మతాల కంటే మానవత్వమే గొప్పది

## - మైనార్టీల ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ

**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** కుల, మతాల కంటే మానవత్వమే గొప్పదని, సమానత్వ భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఏపీ వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఖాదర్ భాషా అన్నారు. ఈ నెల 30 న నిర్వహించనున్న మహనీయుల జాతర సందర్భంగా ఆదివారం చేవెళ్లలో మైనార్టీల ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనుషులందరూ సమానమనే భావనను సమాజంలో బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యవని, అందుకే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికీ విద్య అందాలని ఆకాంక్షించారని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాల సాధన కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహనీయుల కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, సిరాజుద్దీన్, అబ్దుల్ జబ్బార్, ఖాజా పాషా, ఖాలెద్, మహమూద్, జాహెద్, రెహ్మాన్, ఖదీర్ పాషా, సలీం, అఫ్జల్, కలిమ్, షరీఫ్, గఫూర్, కమిటీ వైస్ చైర్మన్ మాచన్‌పల్లి రామస్వామి, మొకరం రాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, కమిటీ సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.



# పెరిక బాలికల వసతి గృహం శంకుస్థాపన

## మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలో నీ సాయి కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర పెరిక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో బాలికల వసతి గృహ శంకుస్థాపన మహోత్సవం ఘనంగా నిర్వహించి నారు ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ నేను చదువుకునే సమయంలో నాకు అన్నం పెట్టి కడుపు నింపిన హాస్టల్ పెరిక హాస్టల్. సాహసం ఐక్యత మేధావులకు పెరిక కులం పెట్టింది పేరు. చిన్న కులమే అయినా సాహసానికి మారు పేరు. ఆడ పిల్లల హాస్టల్ మంచి ప్లేస్ లో కడుతున్నారు. ఇప్పుడు ఇలాంటివి చాలా అవసరం. చోదక శక్తిగా ఉండే కులం పెరిక కులం. హమ్ కిసీసే కమ్ నహీ అనేలా ఉండాలి. సాహసానికి త్యాగానికి ఐఖ్యతకు మారుపేరు పెరిక కులం. కానీ 2.3 లక్షల మంది పెరిక కులంలో ఉన్నారు అని కులగణనలో ప్రకటించారు. నా మొదటి బడ్జెట్ ను కూర్పు చేసింది అల్లం నారాయణ, గటిక విజయ్ కుమార్. మంచి ప్లేస్ లో హాస్టల్ కడుతున్నారు. ఇప్పుడు మగ పిల్లల కంటే ఎక్కువ ఆడపిల్లలు చదువుతున్నారు. ఒకప్పుడు మగ పిల్లలకోసం తాపత్రయం పడేవారు కానీ ఈరోజు ఆడపిల్లలు పుట్టాలని కోరుకు ంటున్నారు. బాలికల హాస్టల్ మంచి సంస్కృతి సంప్రదాయాలు అందిస్తూ ఆడపిల్లల చదువుకు తోడ్పడాలని కోరుకుంటున్నాను. పెరిక కులం చోదక శక్తి ఉన్న కులం.ఎ వరికీ తక్కువ కాదు హమ్ కిసీసే కమ్ నహీ అన్నట్టు ఉండాలి. మిమ్ముల్ని చూసి సమాజం గర్వపడాలి మిగతా కులాల వారు ధైర్యం తెచ్చుకోవాలి. నేను మీ కుటుం బంలో ఒక సభ్యుని ఎంపీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ లో పెరిక వారు 99 శాతం మంది ఓటు వేశారు. ఎంతో మందితో ఓటు వేయించారు. పిలిస్తే పలికే బిడ్డగా ఉంటాను. ఎక్కడ ఏ అవసరం ఉన్నా ముందు ఉంటాను. ఈ కులం ఇంకా గొప్పగా ఎదగాలి. రాజకీయంగా ఎదిగి సమాజంలో గొప్ప పాత్ర పోషించాలని కోరుకుంటున్నాను.

# యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

## - కాంగ్రెస్ నాయకులు ఆగిరెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి

## - కమ్మెటలో కృష్ణగౌడ్ స్మారక క్రికెట్ టోర్నీ



**చేవెళ్ల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని ప్రతిభను చాటుకోవాలని కాంగ్రెస్ నాయకులు బండారు అగిరెడ్డి, దేవర వెంకటరెడ్డి సూచించారు. చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామంలో దివంగత ఉపసర్పంచ్ ముంద్రిక కృష్ణ గౌడ్ స్మారకార్థం ఆదివారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో వారు పాల్గొన్నారు. ముంద్రిక కృష్ణగౌడ్ కుమారుడు శశిధర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు, బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. యువతలోని ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు దోహదప డతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కృష్ణ గౌడ్ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముంద్రిక పదమ్మ కృష్ణగౌడ్, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పడాల ప్రభాకర్, గోనె ప్రతాప్ రెడ్డి, బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్య, పెంటయ్య, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## మానవత్వానికి ప్రతీకగా ఏఆర్ఎస్ సేవా ఫౌండేషన్ సేవలు చైర్మన్ మొయ్యి సుజాత

### అప్పారావు వర్ధంతి సందర్భంగా చిన్నారులకు సేవా కార్యక్రమం



అల్వాల్ సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడంలో ముందుంటున్న ఏఆర్ఎస్ సేవా ఫౌండేషన్ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. అల్వా ల్ పరిధిలోని గ్లాండ్ ఫార్మా గవర్నమెంట్ హై స్కూల్ లో ఆదివారం హృద్య మైన సేవా కార్యక్రమం నిర్వహించారు. ఛైర్మన్ మొయ్యి సుజాత, మోయ్యి అప్పారావు గారి 5వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా గ్లాండ్ ఫార్మా గవర్నమెంట్ హై స్కూల్‌కు చెందిన చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు అరటిపండ్లు, ఫ్రూటీలు, కేకులు అందజేశారు. చిన్నారులతో ఆత్మీయంగా మమేకమై, వారితో సమయం గడిపిన నిర్వాహకులు వారికి ప్రోత్సాహాన్ని అందించారు. విద్యతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చిందించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని మొయ్యి సుజాత తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజంలో మానవ త్వం విలువలను బలపరచడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరిపి ప్రసన్న, మోయ్యి ప్రదీప్ తదితరులు పాల్గొని చిన్నారులతో సాన్నిహిత్యంగా గడిపారు. వారి భాగస్వామ్యం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తెచ్చింది. స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలన్నారు. సమాజంలో సేవా దృక్పథాన్ని పెంపొ ందించే దిశగా ఏఆర్ఎస్ సేవా ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని పేరొన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఫౌండేషన్ సామాజిక బాధ్యతను చాటుకుంటూ, మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తోంది.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ ఉ కోఆర్డినేషన్ కమిటీ వైస్ చైర్మన్ గా బొంగునూరి కిషోర్ రెడ్డి నియామకం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకులిరాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ గా హెచ్ వేణుగో పాల్ రావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి రాష్ట్ర ప్రోటోకాల్ వైస్ చైర్మన్ గా . నియమించినందుకు ముందుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియ జేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలతో మమేకమై ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలియజేశారు

## దుండిగల్ సర్కిల్‌లో సెన్సస్ 2027 శిక్షణ ప్రారంభం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి )** దుండిగల్ సర్కిల్ మీటింగ్ హాల్ నందు, సెన్సస్ 2027, పైన ఎన్యూమీ నే టర్స్, సూపర్వైజర్స్ దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఎన్ వెంకటేశ్వర్ నాయక్ రెండవ రోజు శిక్షణా తరగతులను ప్రారంభించినారు, అనంతరం మొదటి విడత మే 11 వ తారీకు నుండి, జూన్ 9వ తారీకు వరకు చేపట్టడం జరుగుతుంది, ఈ మొదటి విడత జనాభా లెక్కల కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని నుండి 34 ప్రశ్నల సమాధానాలు తీసుకుంటారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ సురేందర్ నాయక్, గవర్నమెంట్ స్కూల్ టీచర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# జగద్గిరిగుట్టలో శేఖర్ యాదవ్ బస్తీబాట

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి )** జగద్గిరి నగర్‌లో బస్తీ అధ్యక్షులు జగన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ పర్యటనలో స్థానిక బస్తీ వాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మంజీరా వాటర్ సరఫరా సరిగా లేకపోవడం వల్ల నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బోర్ బావులు ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనిపై స్పందించిన శేఖర్ యాదవ్ , ఈ విషయాన్ని స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, రేణుక, బాలమణి, రాజేష్ ప్రసాద్, సుధాకర్, రాజు, నేత రెడ్డప్ప, రమేష్, సత్యనారాయణ, సోము, యాదయ్య గౌడ్, శ్రీను పాల్గొన్నారు.



## అల్వాల్ గురుద్వారాలో గురు అంగద్ దేవ్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా



**అల్వాల్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**అల్వాల్ ప్రాంతంలోని గురుద్వారాలో గురు అంగద్ జీ మహారాజ్ 522వ జయంతి వేడుకలు భక్తి భావంతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుద్వారాలో ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డీ ముఖ్య అతిథిగా హాజరై గుర ఓద్వారాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, గురు అంగద్ దేవ్ మహారాజ్ బోధనలు మానవత్వం, సేవా భావం, సమానత్వం వంటి విలువలను ప్రతిబింబిస్తాయని, ఇవి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వేడుకల సందర్భంగా గురుద్వారా నిర్వాహకులు భక్తులకు ప్రసాదం, లంగర్ సేవలను అందించారు. కార్యక్రమంలో గురుద్వారా కమిటీ సభ్యులు, స్థానిక ప్రము ఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగింది.

## ప్రజల దాహార్తిని తీర్చడం అత్యుత్తమ సేవ : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి )** చింతల్ బస్ స్టాండ్ వద్ద బిఆర్ఎస్ నాయకులు జలిగం రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రజల దాహార్తిని తీర్చడం అత్యుత్తమ సేవ అని, ప్రజలకు సేవ చేయాలని ఆలోచన ఉన్న ప్రతీ ఒక్కరికీ ఈ కార్యక్రమం మరింత స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, వనం శ్రీనివాస్, ఎండి. నజీరుద్దీన్, రమణా రెడ్డి, ఆంజనేయులు, నగేష్, జయం చారి, డీజే రమేష్, వివిధ డివిజన్లకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులం మృతి

**మేడ్చల్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** ఈతకు వెళ్లి ఇద్దరు బాలురు నీటిలో ప్రమాదవశాత్తు మునిగిపోయి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డబిల్ పూర్ లో ఆదివారం చోటుచేసుకుంది. డబిల్ పూర్ లో నివాసం ఉండే ఉమన్ (15), ఇర్ఫాన్ (12) మరో నలుగురు స్నేహితులతో కలిసి గ్రామానికి సమీపంలో ఉన్నటువంటి ఇస్కాన్ టెంపుల్ వద్ద ఓ కుంటలో ఈతకు దిగారు ప్రమాదవశాత్తు వీరిద్దరూ నీటిలో మునిగిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. అది గమనించిన స్థానికులు ఉమన్, ఇర్ఫాన్లను మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. ఇదే విషయమై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోస్టు వ





ార్టం నిమిత్తం ఇద్దరు చిన్నారుల మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో డబిల్ పూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఆలయ నిర్మాణానికి రాఘవేందర్ గౌడ్ విరాళం

**మేడ్చల్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** సిఎంసి పరిధిలోని పూడూర్ కిష్టాపూర్ డివిజన్ కిష్టాపూర్ గ్రామంలోని అర్చన కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆదివారం 51 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు రాఘవేందర్ గౌడ్ ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు. రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతుగా సహాయం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మేడ్చల్ సర్కిల్ పరిధిలో తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను సొంత నిధులతో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చన కాలనీ సేవా సమితి అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుచ్చి రాములు, కాలనీ వాసులు హనుమంత్ రెడ్డి, మల్లారెడ్డి, మెట్టు రాజు, కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# ఆదివారం ఇసుక దోపిడి !

### -అధికారుల అనుమతి లేకుండా

**బషీరాబాద్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలోని నవాంధ్గి గ్రామ పరిధిలో ఉన్న కాగ్నా నది నుండి ఆదివారం సెలవు దినం కావడంతో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. నిబంధనలు పట్టించుకోకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇసుక దోపిడి కారణంగా పరిరక్షణకు భంగం కలుగుతుందని పర్యావరణకు నష్టం కలుగుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక రావణ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలగడమే కాకుండా సహజ వనరులు దెబ్బతింటున్నాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. సంబంధిత శాఖలు దృష్టి సారించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## దాడి చేసిన సంఘటనలో వ్యక్తి రిమాండ్

### ఎస్ఐ శ్రీశైలం యాదవ్

**బషీరాబాద్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండలం బొజ్యా నాయక్ తాండలో ఇద్దరు వ్యక్తుల మధ్య పాత కక్షలతో గొడవలు పడ్డారు ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన రాములు , సేవ్య నాయక్ అనే వ్యక్తి పాత కక్షలతో రాములు అనే వ్యక్తి మీద దాడి చేసి అతని పళ్ళు విరిగి పోవడంజరిగింది. దీని కారణం అయినా సేవ్య నాయక్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు.



## అస్మత్‌పేట్ 264వ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి హామీ

### -అపార్ట్మెంట్ వాసులతో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

**బోయిన్‌పల్లి,ఏప్రిల్ 19. (ప్రజా జ్యోతి):** అస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని లహరి అపార్ట్మెంట్ నివాసులు తమ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు మంచినీటి సరఫరా లోపం, వీధి దీపాల సమస్యలు, శానిటేషన్ లోపాలు తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన నివాసులకు




భరోసా కల్పించారు. ఈ సందర్భంగా లహరి అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అపార్ట్మెంట్ చైర్మన్ ఆలూరి శేఖర్ యాదవ్ గారు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## శేరిగూడలోని శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో దారుణం

### -హాల్ టికెట్ ఇవ్వకపోవడంతో విద్యార్థి ఆత్మహత్య....

### శ్రీ ఇందు కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆందోళనలు.....

### విద్యార్థి మృతదేహంతో శ్రీ ఇందు కళాశాలలో ధర్నా

**ఇబ్రహీంపట్నం 19 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** కేవలం 5000 అటెండెన్స్ ఫీజు కట్టకపోవడంతో విద్యార్థికి ఎగ్జామినేషన్ హాల్ టికెట్ ఇవ్వని శ్రీ ఇందు కళాశాల యాజమాన్యం కారణంగా ఓ విద్యార్థి ప్రాణం కోల్పోవాల్సి వచ్చింది. విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థి మృతదేహంతో కళాశాలలో ధర్నా చేపట్టారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి, శేరిగూడలోని శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదివే ప్రణీత్ (22)అనే విద్యార్థి, 5000 రూపాయల అటెండెన్స్ ఫీజు కట్టలేదని కళాశాల యాజమాన్యం హాల్ టికెట్ ఇవ్వకపోవటంతో ఇక పరీక్షలు రాయలేనని తీవ్ర మాస్తాపానికి గురై ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. విద్యార్థి మృతదేహానికి పోస్టుమార్టం చేసి, బంధువులకు అప్పజెప్పడం జరిగింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విచారణ చేపడుతున్నామని ఇబ్రహీంపట్నం ఏసీపి కేపీవీ.రాజు, సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

**శ్రీ ఇందు కళాశాల ముందు పలు విద్యార్థి సంఘాల ఆందోళన.....**

కళాశాల యాజమాన్యాల ఫీజుల దోపిడీ కారణంగా ప్రణీత్ అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడని యాజమాన్యం విద్యార్థుల పట్ల కర్కశాంగ వ్యవహరించడం వల్లే ప్రాణాలు



తీసుకుంటున్నారని విద్యార్థికి న్యాయం జరిగే వరకూ కళాశాల యజమాన్యంతో పోరాడుతామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. ఇప్పటికైనా పలు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరించకుండా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీ ఇందు కళాశాల ముందు విద్యార్థి మృతదేహంతో ధర్నా చేపట్టారు.

**విద్యార్థి తల్లిదండ్రుల ఆవేదన....**

విద్యార్థిని కాలేజీ యజమాన్యం అటెండెన్స్ ఫీజు వేధింపులతోనే ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ తల్లిదండ్రులు బోరున విలపించారు. అటెండన్స్ ఫీజు కట్టలేదని హాల్ టికెట్ ఇవ్వకపోవడంతోనే తమ కొడుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడని, మృతుని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా పలు కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.

## ఆదివారం మార్నింగ్ 3.15 గంటలకు కేబుల్ బ్రిడ్జి పై ఆగిఉన్న ఒక వ్యక్తిని డికొన్న బెంజ్ కారు





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):**ఇట్టి ఆక్సిడెంట్ లో బ్రిడ్జిపై ఆగి ఉన్న గోస శ్యామ్ రాజ్ ను డి కొట్టిన బెంజ్ కారు , దానితో అతనికి రెండు కాళ్ళకు గాయాలు కాగా మెడికవర్ హాస్పిటల్ కి షిఫ్ట్ చెయ్యగా అతను చికిత్స పొందుతూ సాయంత్రం నాలుగు గంటలకు చనిపోవడం జరిగింది మృతిని డెడ్ బాడీని ఉస్మానియా ఆస్పత్రికి తరలించడం జరిగింది. ఇట్టి మృతుడు ఘట్కేసర్ లిమిట్స్ లో ఉంటాడు యాక్సిడెంట్కు కారణమైన బెంజ్ కారు పోలీసుల ఆధీనంలో ఉన్నది.యాక్సిడెంట్ చేసిన వెంటనే బెంజ్ కార్ డ్రైవరు అక్కడి నుంచి పారిపోవడం జరిగింది.ఇట్టి విషయంపై మృతుని భార్య కంప్లైంట్ ఇవ్వగా కేసు రిజిస్ట్ చేసి మాదాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పిడుగుపాటుకు ఓ.ఎద్దు బలి

**మోమిన్ పేట్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి )** పిడుగుపాటుకు ఓ.ఎద్దు మరణించిన సంఘటనమొరంగ పల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ప్రకారం మోమిన్ పెట్ మండలంలో పలు గ్రామాలలో ఈరోజు భారీ వర్షం కురవడంతో మొరంగ పల్లి గ్రామానికి చెందిన మంగలి రాములు తన



వ్యవసాయ ఎడ్లను మేపడానికి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లగా ఆదివారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో అకాల భారీ వర్షాల వల్ల పిడుగుపాటుకు గురై ఒక ఎద్దు అక్కడికక్కడేమరణించింది ఎద్దు విలువ సుమారు 90.000 వేల రూపాయలు ఉంటుంది ప్రభుత్వం స్పందించి నిరుపేద కుటుంబానికి చెందిన రాములు కుటుంబాన్నికి ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు

## అత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

### - సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్

**బంట్వారం ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన ఇందుర్ రూతమ్మ అనారోగ్యంతో మరణించడంతో స్థానిక సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్ వారి కుటుంబానికి ఆర్థిక సాయం 6



వేల రూపాయలు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని, వారికి ఏం అవసరం ఉన్నా నా వంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.